## ౩

కాపుల పాలెములో జమీందారు పొలాలను, గ్రామకంఠములను, చిల్లరమల్లరలను ఠాణేదారు మొదలు పాలేరు వరకు అమ్మజూపుచుండిరి.

"కానినను మీ కివి దక్కవు. ఇవి గ్రామ కంఠములు. ఇవన్నియు ఉమ్మడి నేలలు" అని బిల్లు ఎరిగిన కాంగ్రెసువాదులు చెప్పుచుండిరి.

"గ్రామకంఠ మేమిటిరా చలికంఠము. మీ తాత అబ్బలనాటి నుండియు జమీందారులై యీ తెల్లవారుతలికె ఉమ్మడిదై కూర్చున్నదా? శిస్తు చెల్లించలేక మీ తాత ఎన్నాళ్ళు ఇక్కడ బండకొయ్యలో కూర్చుం డెనో నీ వెరుగవా? నీ హయాములో నీవు పశువులకు పుల్లరి చెల్లించ లేకపోగా నీ పశువు లెన్నినాళ్ళచట బందెపడియుండెనో చెప్పవలయునా? ఏమి నాయమయ్యా? ముమ్మాటికి దివాణపువారిదే హక్కు. మేము అచ్చ కరుకులు పోసి కొనుచుంటిమి" అని కొను వారి తరఫున రమణారాయడు వకాలతు పుచ్చుకొనెను.

"అటు లగుచో రిజిస్టరు చేయించుకొనుడు, చూతము" అని కాంగ్రెసువాదు లనుచుండిరి.

"రిజిస్టర్ చేయము, మీరు ముందే స్థల మ్మాక్రమంచుకొనుడు— అని ముమ్మొదటనే కామందులవారు చెప్పిరి. అదియుగాక మేము మేనేజరు మొదలు పాలేరు వరకు అందరను సంతోషపెట్టితిమి" అని కొన్నవారు సమాధాన మొసగుచుండిరి.

"కాంగ్రెసువారును, కమ్యూనిస్టులును అటులే అందురు" అని జమీ ఉద్యోగస్థులు కొన్నవారికి భూములప్పజెప్పి జేబులు నింపుకొను చుండిరి.

అని మనవిచేసికొనిరి. జమీందారువారు వారి విన్నపము లాలకించి "ఆలోచించి సెలవిత్తుము" అని సెలవొసగిరి.

అటుపిమ్మట వారు మేనేజరుకడకు జనిరి. ఠాణేదారు డప్పువాని వాఙ్మూలమును తీసి మేనేజరు గారి ముంగల నుంచెను. అంతట అతికష్టము మీద జమీందారుగారి అనుమతితో మేనేజరు పోలీసు స్టేషన్‌కు సపరివారముగా బయలుదేరెను.

ఇది తెలిసి నరసారాయడును, మరికొందరు గ్రామస్థులును—"జమీందారుగారున్నూ, వారి ఉద్యోగస్థులున్నూ, నవుకరులున్నూ చేతికి వచ్చినంత డబ్బు మూటకట్టుకుని ఉక్కురోషం పట్టలేక అడవంతా నరికిస్తున్నారుగాన ఏలినవారు వెంటనే తగిన చర్య తీసుకోవలెను" అని కలెక్టరు మొదలగు వారికి అర్జీలు పెట్టిరి.

౫

అటు మేనేజరుకు పోలీసువారి బలమును లభింప లేదు. ఇటు గ్రామస్థులకు సర్కారువారి సంరక్షణయు జరగలేదు. ఇందువలన "జమీందారుకు ఇందేమియు పట్టులేదనియు, గ్రామములోని రైతుల కంత కంటె లేదనియు జమీందారు నవుకరులతో పాటు పసి పిల్లలవరకును తెలిసిపోయెను."

తమ్ము దొంగలనుగా ఆరోపింపదలచుకొనిన ఠాణేదారు నింటిముంగల నిలువబడి తేలారెడ్డి మొదలగు కొందరు— "నీవు లంచము గొని జమీస్థలములు తుమ్మలు అమ్మచుంటివి. హరిజనుల నడివిపై కుసికొలి పితివి. గ్రామగర్భమున చిచ్చుపెట్టితివి. దొంగవు నీవా, లేక మేమా?

